# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 296 | హైదరాబాద్ | ఆదివారం | 19- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం మిగతా 2లో...

# సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

- మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ
- తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ
- సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు
- సింగపూర్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో మంత్రి డి. శ్రీధర్ బాబు చర్చ

2 లో



## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

- సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగాహైదరాబాద్
- అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2 లో

## మరోమైలు రాయిని దాటిన ఇస్రో

- వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు వెల్లడి

2 లో



## రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

- జంటనగరాల్లో చురుకుగా వెరిఫికేషన్ ప్రక్రియ
- కొత్త రేషన్ కార్డు కోసం 83వేల మంది దరఖాస్తు

2 లో



## మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

- మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్
- ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం


హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, మిగతా 2లో..



## 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం

- ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు




న్యూఢిల్లీ, ప్రజాక్షేత్రం:

వినీలాకాశంలో ఈ నెల 22న అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ మిగతా 2లో..

## 13 కిలోమీటర్లు...13 నిమిషాలు

- గుండె తరలింపునకు మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

గుండె ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ కోసం చేపట్టిన ప్రక్రియలో హైదరాబాద్ మెట్రో కీలక పాత్ర పోషించింది. నగరంలోని ఎల్‌బీనగర్‌లో ఉన్న కామినేని మిగతా 2లో...



## సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు



ఢిల్లీ, ప్రజాక్షేత్రం:

సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. ÷మీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ మిగతా 2లో..

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం మిగతా 2లో..

# మహిళ కడుపులో 8 కిలోల గడ్డ..!

- శస్త్రచికిత్స ద్వారా తొలగింపు
- సాయితరుణ్ ఆసుపత్రిలో రిస్క్ ఆపరేషన్
- వైద్య సేవలు అందించిన డా.జయప్రసాద్

తాండూరు, జనవరి 18(ప్రజాక్షేత్రం)

మహిళ కడుపులో పెరుగుతున్న దాదాపు 8 కిలోల గడ్డను శస్త్రచికిత్స ద్వారా తొలగించారు. ఈ ఆపరేషన్ వికారాబాద్ జిల్లా తాండూరులోని సాయితరుణ్ ఆసుపత్రిలో జరిగింది. ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు డా.జయప్రసాద్ మహిళకు ఆపరేషన్ చేసి వైద్య సేవలు అందించారు. వివరాలలోకి వెళితే.. కర్ణాటక రాష్ట్రం సేడం తాలూకా గురుకుంట సమీపంలోని మదికల్ గ్రామానికి చెందిన వడ్డె లక్ష్మీ భర్త నర్సింలుతో కలిసి గనులలో కూలి పనులు చేసేది. వీరికి నలుగురు ఆడ కూతుళ్లు ఉన్నారు.గత పదేండ్ల క్రితం భర్త నర్సింలు కన్నుమూశారు. గత యేడాది క్రితం నుంచి లక్ష్మీ కడుపు నొప్పితో బాధపడుతోంది. కర్ణాటకలోని సేడం తదితర ఆసుపత్రిలలో చూపించుకున్నా కడుపునొప్పి తగ్గలేదు. ఆమె అవస్థను తెలుసుకున్న రెండో కూతురు విజయలక్ష్మీ భర్త, అల్లుడు రవి నెల రోజుల క్రితం తాండూరులోని డా.జయప్రసాద్ ఆసుపత్రిలో సంప్రదించారు. దీంతో డా.జయప్రసాద్ లక్ష్మీని పరిశీలించి పరీక్షలు చేయించారు. ఈ పరీక్షల ద్వారా లక్ష్మీ కడుపులో గడ్డ పెరుగుతున్నట్లు గుర్తించారు. శనివారం డా.జయప్రసాద్ నేతృత్వంలో లక్ష్మీకి ఆసుపత్రిలో ఆపరేషన్ చేశారు.ఈ ఆపరేషన్ ద్వారా ఆమె కడుపులో నుంచి సుమారు 8 కిలోల బరువు ఉన్న గడ్డను



తొలగించారు. డా.జయప్రసాద్ ఆధ్వర్యంలో ఆపరేషన్ విజయవంతం అయ్యింది. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కడుపులో నుంచి తొలగించిన గడ్డను పరీక్షలకు పంపిస్తామని, వాతావరణం, నీటి కలుషితం వల్ల ఇలాంటి పరిస్థితులు రావచ్చని డా.జయప్రసాద్ వెల్లడించారు. మరోవైపు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీ తనకు అందిన వైద్యం ప్రాణదానంతో సమానమని, ఇందుకు డా.జయప్రసాద్‌కు ధన్యవాదలు తెలిపింది.

## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

మెదటిపేజీ తరువాయి

చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించుకున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## మరోమైలు రాయిని దాటిన ఇస్రో

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్షంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది. ఇంజిన్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పర్‌మెంట్ (స్పేడెక్స్) చేపట్టింది. స్పేడెక్స్ ప్రయోగం విజయవంతమవడం ద్వారా భారత్ చరిత్ర సృష్టించింది. ఉపగ్రహాల డాకింగ్ సామర్థ్యం కలిగిన నాలుగో దేశంగా మన దేశం అవతరించింది. నింగిలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసిన భారత్.. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా చేరింది.

## మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

మెదటిపేజీ తరువాయి

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులై ఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ – సహకరిస్తుంది. అర్హురాలైన ప్రతి మహిళలకూ సభ్యత్వం కల్పించి పథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు. తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. మెప్మా ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరి ఉండాలి. ఇందిరా మహిళాశక్తి పథకం కింద రుణం తీసుకునే మహిళ.. ఏదైనా వ్యాపారం మొదలుపెట్టవచ్చు. పెద్ద వ్యాపారం చెయ్యాలనే ఆలోచన ఉన్నవారు మెప్మా ఉద్యోగుల సహాయంతో భారీ మొత్తంలో రుణాలు పొందవచ్చు. మరిన్ని వివరాలకు మెప్మా టోల్ ఫ్రీ నంబర్ 040 1234 1234కి కాల్ చేయవచ్చు.

## 13 కిలోమీటర్లు... 13 నిమిషాలు

మెదటిపేజీ తరువాయి

ఆస్పత్రి నుంచి దాత గుండెను లక్డీకపూల్‌లో ఉన్న గ్లెనిగేల్స్ గ్లోబల్ ఆస్పత్రికి అత్యంత వేగంగా తరలించారు. దీని కోసం హైదరాబాద్ మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది. ఎటువంటి ఆటంకాలు, ఆలస్య లేకుండా.. అతివేగంగా దాత గుండెను ట్రాన్స్‌పోర్ట్ చేసింది. గ్రీన్ కారిడార్ ద్వారా సుమారు 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లోనే చేరుకున్నారు. ఈ రూట్లో 13 స్టేషన్లు దాటేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది. గుండె తరలింపులో ఆలస్యం కావొద్దు అన్న ఉద్దేశంతో మెట్రో రైలులో దాన్ని పంపింపారు. జనవరి 17వ తేదీన రాత్రి 9.30 నిమిషాల సమయంలో మెట్రో రైలు ద్వారా డోనార్ గుండెను తరలించారు. చాలా సునిశితమైన ప్లానింగ్, మెట్రో రైలు.. వైద్యులు, ఆస్పత్రి వర్గాల సహకారంతో ఆ ప్రయత్నం సఫలమైనట్లు తెలుస్తోంది.

## సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

హైదరాబాద్‌ప్రజాక్షేత్రం:

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచు కోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

## రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేస్తోంది. ఇటీవల కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో కొత్త రేషన్ కార్డుల పక్రియను మరింత దృష్టిలో పెట్టుకుని, జీహెచ్‌ఎంసీ అధికారులు రంగంలోకి దిగారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి నేతృత్వంలో 150 డివిజన్లలో దరఖాస్తుదారుల అర్హతల పరిశీలన ప్రారంభమైంది. జీహెచ్‌ఎంసీ పరిధిలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ కొనసాగుతోంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఆదాయం, ఆస్తులు వివరాలు తనిఖీ చేస్తున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోంది. రెండు లక్షల లోపు ఆదాయం ఉండి, బిలో పావర్టీ లైన్‌కు దిగువన ఉన్న వారు రేషన్ కార్డు అర్హులు అంటున్నారు. సొంత ఇండ్లు, ఆస్తులు ఉండి కూడా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులను అధికారులు పరిశీలించడం లేదని అంటున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డు కోసం 83 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు, ఈ నెల 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ నాటికి అర్హుల ఎంపిక పక్రియను పూర్తిచేయాలని, 25వ తేదీకి ఆయా జిల్లా కలెక్టర్లకు నివేదికను అందజేయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం వద్ద ఉన్న డేటాతో సరిచూసి, చివరగా ఈ నెల 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వేలో, జీహెచ్‌ఎంసీ పరిధిలో 22 లక్షల కుటుంబాల వివరాలను సేకరించింది. ఈ సర్వే అనంతరం కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇందులో 83,285 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు గుర్తించారు.ఇంటింటి సర్వేలో కూడా అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం తమ వివరాలను నమోదు చేసుకున్నారు. గతంలో కొత్త రేషన్ కార్డుల జారీ లేకపోవడం, కార్డుల్లో మార్పులు చేసుకునే అవకాశాలు లేకపోవడంతో వేలాది మంది ప్రజలు కొత్త కార్డుల కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రాథమికంగా అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలిస్తున్నారు. నివేదిక తయారు చేసి, ఈ నెల 26వ తేదీ నాటికి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభమయ్యేలా కృషి చేస్తున్నారు. ఈ కొత్త పక్రియ ద్వారా రాష్ట్రంలోని అనేక మంది అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేయడంలో సహాయపడుతుంది.

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందు కు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల పాటు రాష్టాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్య లు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రా లు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణ యించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అంద చేస్తారు. గద్దర్అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొం దించాలని సమావేశంలో నిర్ణయించా రు.ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్ బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయ సుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీని వాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం

మెదటిపేజీ తరువాయి

నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి. గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు. వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యురీ గ్రహాలు ఒకేవరుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహాయం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు టెలిస్కోప్ అవసరమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు. శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి. మెర్క్యురీ, శని, నెప్ట్యూన్ సూర్యుడికి చాలా దగ్గరగా వెళ్లడంతో గ్రహాలు భూమిపైకి కనిపించడం తగ్గిపోతుంది. శుక్ర గ్రహం సైతం అంతగా కనిపించేందుకు ఛాన్స్ ఉండదు. బృహస్పతి, అంగారకుడు, యురేనస్ సైతం మాత్రమే కొద్దివారాల పాటు అలాగే ఉంటాయి.

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

మెదటిపేజీ తరువాయి

కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్టానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్ే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్‌పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు.

## సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

మెదటిపేజీ తరువాయి

ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ÷-రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ÷మీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు.

## నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్



**వికారాబాద్,జనవరి18వికారాబాద్ ( ప్రజాక్షేత్రం):**

పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు లో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ( ఆర్డీవో) నిర్వాసితులతో ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్.ఈ సందర్భంగా నిర్వాసితులతో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..ప్రజాప్రయోజనాల దృష్ట్యా ప్రజలకు ఉపయోగపడే రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరగాలి తప్పదు.లక్షలాది మంది ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలకు అందరూ సహకరించాలి. నిర్వాసితులు చేస్తున్న త్యాగానికి వెల కట్టలేము. మీ బాధను అర్థం చేసుకుని మీకు అన్నివిధాలుగా న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి, వికారాబాద్ ఆర్డీవోవాసుచంద్ర , తాహశిల్దార్ లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రేమను ఒప్పుకోలేదని యువతి సూసైడ్




**వికారాబాద్, జనవరి 18 ( ప్రజాక్షేత్రం):**

ప్రేమను ఒప్పుకోలేదు అని యువతి సూసైడ్ చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మహమ్మదాబాద్ మండలంలోని ధర్మాపూర్ కు చెందిన పెద్దలు యువతి ప్రేమను కాదన్నారు. దీంతో యువతి సొసైటీ చేసుకుంది. ఆమె మహబూబ్ నగర్ లోని ఓ కళాశాలలో నర్సింగ్ చదువుతుంది. తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మీద మిగతా వివరాలు తెలియాల్సి ఉంది అని పోలీసు వారు తెలియజేశారు.

## నేడు ప్రెస్ అండ్ పోలీసు ఫ్రెండ్లీ మ్యాచ్..!

- ఇందూరులో క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు




**తాండూరు, జనవరి 18 (ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా తాండూరులోని జర్నలిస్టులు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ అండ్ పోలీసు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. తాండూరు సబ్ డివిజన్ పోలీసు శాఖ, జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పెద్దేముల్ మండలం ఇందూరు గ్రామంలో ఈ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ప్రతి యేడాది మాదిరిగానే పోలీసు, ప్రెస్ విభాగాల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పడాలనే అభిలాషతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 9-30గంటలకు ఇందూరులోని క్రీడా మైదానంలో మ్యాచ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డితో పాటు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ క్రికెట్ మ్యాచ్‌కు హాజరై విజయవంతం చేయాలని నిర్వహకులు కోరుతున్నారు.

## మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్

- జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ జైన్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 18( ప్రజాక్షేత్రం):**

మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల మండలం పోలేపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు.ఫారమ్-సి నోటిఫికేషన్ 29 నవంబర్, 2024న 60 రోజుల పాటు అంటే 27-01-2025 వరకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు. పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగింది. ఈ రోజు మొత్తం 34 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో మొత్తం 73.39 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ఉమా హారతి , టిజిఐసి జోనల్ మేనేజర్ శైలజ, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి , ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, దుద్యాల తహసిల్దార్ కిషన్ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక, ఎర్రమట్టి రవాణాపై పంజా..!

- ఎస్పీ నారాయణరెడ్డి వారి సిబ్బంది
- దాడులు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు
- జిల్లాలో 3 ట్రాక్టర్లు, 3 టిప్పర్లు, జేసీబీ, కారు సీజ్
- 8 మంది అదుపులోకి, 4 సెల్ ఫోన్‌ల స్వాదీనం
- సీరియస్ వార్నింగ్ ఇచ్చిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి




**వికారాబాద్, జిల్లా ప్రతినిధి జనవరి 18( ప్రజాక్షేత్రం) :**


జిల్లాలో అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా కార్యకలాపాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పంజా విసిరారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి 3 ఇసుక ట్రాక్టర్లు, 3 టిప్పర్లు, ఓ జేసీబీ, ఓ కారులను సీజ్ చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఓ ప్రకటనలో కేసు వివరాలను వెల్లడించారు. జిల్లాటాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, %వా×% ప్రశాంత్ వర్ధన్ మరియు టీం అధికారులు జిల్లాలో అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణాపై దాడులు చేపట్టారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధన్నారం గుట్ట నుండి ఎర్రమట్టిని తరలిస్తున్నా 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని 3 ఎర్రమట్టి లోడ్ చేసిన టిప్పర్ వాహనాలు, ఒక జేసీబీ, ఒక కార్, 4 సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1 ట్రాక్టర్, యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2 ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పట్టుకొని.. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వారిపై ఆయా పోలీస్టేషన్ల పరిధిలో కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా అక్రమ ఇసుక రవాణా, ఎర్రమట్టి రవాణా కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన, అక్రమంగా రావణాలు జరిపిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి ఆంజనేయులు సెల్ నెంబర్ 8712670022 ద్వారా సమాచారం అందించాలని సూచించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బెంచీల పంపిణీ

- సేవా గుణాన్ని చాటుకున్న సంతోష్ కుమార్.
- జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు
- లయన్స్ క్లబ్ అంటేనే సేవ, సేవా అంటేనే లయన్స్ క్లబ్
- లయన్స్ క్లబ్ ద్వారా ప్రతినెల సుమారు 50 మందికి ఉచిత కంటి చికిత్సలు

**పెద్దేముల్ జనవరి 18(ప్రజాక్షేత్రం):**

తాండూరుకు చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి, తెలంగాణ రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ కార్యదర్శి సేవ రత్న అవార్డు గ్రహీత రొంపల్లి సంతోష్ కుమార్ తన జన్మదినం సందర్భంగా పేదలకు, విద్యార్థులకు సంతోషాన్ని పంచే కానుకలను అందించి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు.






శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యా మందిర్ ప్రైవేట్ పాఠశాల ఆవరణంలో ఆయన జన్మదిన వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థుల కోసం ఐదు బెంచీలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం అందరు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలకు బెంచీలను పంపిణీ చేసినందుకు ఆయనకు ప్రత్యేకంగా శాలువలు, పూలదండలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ... ఈరోజు నా జన్మదిన పురస్కరించుకొని, మా నాన్నగారు రొంపల్లి కృష్ణయ్య జ్ఞాపకార్థంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని ఆయన తెలిపారు. కాగా మా పాఠశాల విద్యార్థుల కోసం మీ వంతు సహకారంగా బెంచీలు ఇప్పించాలి అని శ్రీవాణి విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయుడు గోపాల్.. గత రెండు మూడు మాసాల క్రితం నా దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఈరోజు నా జన్మదినం కలిసి రావడంతో పాఠశాలలో చదివే విద్యార్థులకు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5 బెంచీలు ఇప్పించడం జరిగిందని ఆయన వెల్లడించారు. లయన్స్ క్లబ్ అంటేనే సేవ, సేవ అంటేనే లయన్స్ క్లబ్ అని స్పష్టికరించారు. అదేవిధంగా తాండూరు నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద కలిగిన మమ్మల్ని సంప్రదించవచ్చు అని అన్నారు. ప్రతి నెల తాండూర్ నియోజకవర్గంలో 50 మందికి ఉచిత కంటి చికిత్సలు నిర్వహిస్తున్నామని అభివర్ణించారు. భవిష్యత్తులో మా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదల కోసం, విద్యార్థుల కోసం.. సభ్యుల సహకారంతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టా బోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రొంపల్లి సంతోష్ కుమార్, కోశాధికారి అసాద్ అలీ, సహాయక కార్యదర్శి మల్లారెడ్డి, సభ్యులు గౌరీ శంకర్, గురు మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్, ఉపాధ్యాయులు నిర్మల, అశోక్, ప్రియాంక, తాండూర్ బీసీ సంఘం కన్వీనర్ సంజీవ,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్నాక్ క్యాష్యు కార్మికుల

# 63 రోజుల పోరాటం విజయవంతం

- జే.సి.ఎల్ సమక్షంలో ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్
- మూసివేస్తున్న పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని సిఐటియు డిమాండ్

**ఏలేశ్వరం,జనవరి 18(ప్రజాక్షేత్రం):**

ఏలేశ్వరం మండల పరిధిలోని చిన్నింపేట గ్రామం నందుగల ఇంటర్ స్నాక్స్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను శాశ్వతంగా మూసేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించడంతో,అందులో పని చేస్తున్న 409 మంది కార్మికులు సిఐటియు అండతో పరిశ్రమను తెరిపించాలని లేనిపక్షంలో కార్మికులకు మెరుగైన ఫైనల్ సెటిల్మెంట్ అందించాలని కోరుతూ చేసిన 63 రోజుల పోరాటం విజయవంతమైనదని, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెకల రాజకమార్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు పత్రికా ప్రకటన విడుదల చేశారు. థాయిలాండ్ యాజమాన్యానికి చెందిన ఇంటర్ స్నాక్ పరిశ్రమకు కావలసిన ముడిసరుకు ఎగుమతులు ఆఫ్రికా దేశాలు నిషేధించడం, కోవిడ్ తరువాత అమ్మకాలు పడిపోవడంతో పరిశ్రమను శాశ్వతంగా మూసేస్తున్నామని ప్రకటించడంతో 409 మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కంటితుడుపు పరిహారంతో కార్మికులను వదిలించుకుందామని యాజమాన్యం ప్రయత్నించడంతో సిఐటియు అండతో కార్మికులు పోరుబాట పట్టారు. ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు మరియు పరిశ్రమ నాయకుడు అనిశెట్టి వీరబాబులపై కేసులు పెట్టి నీరుగార్చేందుకు ప్రయత్నించినా కార్మికులు పట్టుదలతో పోరాడి నిర్బంధాన్ని ఎదుర్కొని విజయం సాధించారని తెలిపారు. 63 రోజుల సుదీర్ఘ పోరాటంతో యాజమాన్యం దిగిరాక తప్పలేదన్నారు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్ట్ మరియు పేమెంట్ ఆఫ్ గ్రాడ్యుటి యాక్ట్ ప్రకారం కార్మికులకు చెల్లించే క్లోజర్ బెనిఫిట్, గ్రాడ్యుటిలకు అదనంగా కార్మికులు సర్వీసుకు సంవత్సరానికి 20 రోజులు వేతనాన్ని




చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించింది. వీటితోపాటు 2015 నుండి 2018 వరకు 4 సంవత్సరాలు ఎగవేసిన ఆర్జిత సెలవుల పరిహారం 60 రోజుల వేతనాన్ని కార్మికులు సాధించుకున్నారు. చట్ట ప్రకారం గ్రాడ్యుటీ వర్తించని 160 మంది కార్మికులకు రెగ్యులర్ కావడానికి ముందు పనిచేసిన కాంట్రాక్టు పిరియడ్ని కూడా లెక్కించి గ్రాడ్యుటీ చెల్లించేందుకు జేసీఎల్ సమక్షంలో ఒప్పందం కుదిరిందని తెలిపారు. నోటిస్ పీరియడ్ మూడు నెలలకు పూర్తి వేతనం మరియు బోనస్ చెల్లించేలా మరియు పరిశ్రమను తిరిగి ప్రారంభిస్తే రిట్రిచ్మెంట్ చేసిన కార్మికులకే ప్రథమ ప్రధాన్యత ఇచ్చేలా రాతపూర్వక ఒప్పందం చేసినట్లు ప్రకటించారు. ఈ పోరాటం విజయవంతానికి సహకరించిన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ , జేసిఎల్ రాణి , డిసిఎల్ పొలిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. సిఐటియు అనుబంధ ప్రజా సంఘాల నాయకులకు, లాయర్ల సంఘ నాయకులకు, స్థానిక ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు విప్లవ అభినందనలు తెలిపారు.

# రైతులు ఎవరు అధైర్యపడవద్దు

## - అపోహలకు గురి కావద్దు
## - ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్



**అలంపూర్,జనవరి 18(ప్రజాక్షేత్రం):**

జోగులాంబ గద్వాల జిల్లా,అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్ట దారులు,ఆర్డీఎస్ కు నీళ్లు ఎప్పుడు వస్తాయా అని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.పైన ఉన్న ఆంధ్రప్రదేశ్ గాని కర్ణాటక లో వర్షాభావ,సాంకేతిక మరియు పరిపాలన కారణాలవల్ల గాని, నీళ్లు రాకపోవడం వల్ల అనేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించి స్థానిక సుంకేసుల తుమ్మిళ్ల కి రావడం జరిగింది అనీ ఆవేదన వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్.అలంపూర్ లో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మరియు బి ఆర్ ఎస్ నాయకులు కానీ,ఆర్డీఎస్ పై ఎలాంటి అవగాహన లేని నాయకులు, తొందరపాటుగా మిడిమిడి జ్ఞానంతో ఏదో ఫోటోలకు ఫోజులు ఇవ్వాలని నీటిని విడుదల చేసినట్టు ఫోజులు కొట్టి రైతుల లోపల అనేక అనుమానాలు, అపోహలు కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు అని అన్నారు. రైతులు లో ఉన్నటువంటి ఆందోళనలను, అపోహలను తొలగించి వారిలో నమ్మకం కలిగించాలని ఆలోచనతో పత్రిక విలేకరులను పిలిచి వాస్తవ విషయాలను వివరించడం కోసం ఇక్కడికి రావడం జరిగింది అన్నారు. 5.86 టీఎంసీలకు ఎన్నింటి పెట్టడం జరిగింది నీళ్లు వస్తా ఉన్నాయి కానీ,ఒక తెలంగాణ ప్రభుత్వం పెట్టిన ఎన్నింటితో ఆర్డీఎస్ రైతులు గడ్డకు పడే పరిస్థితి లేదు ఆయకట్టు రైతులకు న్యాయం జరిగే పరిస్థితి లేదు అన్నారు. దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వం రెండు ఇండెంట్లు కలిసి పెడితేనే అప్పుడు రైతులకు న్యాయం జరిగే పరిస్థితి ఉందని తెలిసి మిడిమిడి జ్ఞానం ఉన్నటువంటి నాయకులు ఫోటోలు దిగి రైతులను అపోహ పెడుతున్న క్రమంలో వాస్తవాలు తెలియజేయాలని అటువంటి ఉద్దేశంతో ఈరోజు తుమ్మిళ్ల కి రావడం జరిగింది అన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి అపారమైనటువంటి అనుభవం గల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడ మన ఇండెంట్ మరియు ఆంధ్ర ఇండెంట్ కలిపి పెట్టడం వల్ల మరొక వెయ్యి క్యూసెక్కుల నీటిని ఒక రోజుకు విడుదల చేసే విధంగా 1.5 టిఎంసిలను విడుదల చేసే విధంగా జీవో తీసుకురావడం జరిగింది. ఈ రకంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రభుత్వ పరంగా మంత్రి ని మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈరోజు సరిపడినంత సాగు నీటి నీ రైతులకు అందించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇదే ప్రధాన సాక్ష్యం అన్నారు. ఇండెంట్ పెట్టిన తర్వాత వచ్చే ఇన్ఫ్లో నుంచి కొన్ని క్యూసెక్కుల వాటర్ కేసీ కెనాల్ కి పోవడం వల్ల రెండు వేల క్యూసెక్కులు కేసీ కెనాల్ ద్వారా బయటకు పోవడం వల్ల మనకు సరైన న్యాయం జరగడం లేదు. కనుక కేసి కెనాల్ ఔట్ ఫ్లో నీ తగ్గించాలని ఆంధ్రా అధికారులని సంపత్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజాఆరోగ్యం



**ప్రత్తిపాడు,జనవరి 18 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం,ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ సౌమ్యా మైఖేల్,వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజాఆరోగ్యం ముడిపడి ఉందని, ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ సౌమ్యామైఖేల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా సి హెచ్ సి వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని, వైద్య సిబ్బందితో కలిసి ఆసుపత్రి ఆవరణలో పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మైఖేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతోపాటు,ప్రతి ఒక్కరూ ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించి, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు సహకరించాలన్నారు.సి హెచ్ సి వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని,దానికి ప్రతి ఒక్కరు సహకరించి, వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీల, డాక్టర్ శ్వేత, ఆసుపత్రి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు బాసటగా ముదునూరి



**ప్రత్తిపాడు,జనవరి 18 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు మండల పరిధిలోని వాకపల్లి గ్రామానికి చెందిన మురుకుర్తి రాణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు వారిని పలకరించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని 5 వేల రూపాయలు ఆర్థిక సాయం ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఁ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు చేశారు. కార్యక్రమంలో బర్ల గోవింద్, వైస్ సర్పంచ్ అవ్వా ఆది నారాయణ,వార్డు నెంబర్ గింజాల సత్తిబాబు,గొర్ల రమణ,కొయ్య దొంగబాబు , తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ యువజన సంఘం కమిటీ ఎన్నిక

**వలిగొండ,జనవరి 18 (ప్రజాక్షేత్రం):**



వలిగొండ మండల పరిది లోని వెలు వర్తి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యం లో శ్రీ భక్త మార్కండేయ యువజన సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.గౌరవ అధ్యక్షులు గంజి అశోక్ సీత శ్రీని వాసు లు,అధ్యక్షులుగా ఎక్కలదేవి సాయి, ఉపాధ్యక్షులుగా సీత మణికాంత్, కార్యదర్శిగా రవ్వ వినయ్,కమిటీ సభ్యులుగా వేముల శ్రీనాథ్,వేముల కిరణ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం కమిటీ సభ్యులు కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎక్కలాదేవి సాయిని శాలువతో సన్మా నించా రు.ఈ కార్యక్రమంలో రవ్వ నరేందర్ వేముల మణికాంత్, రాజు,పెద్ది శ్రీకాంత్ వెంకటేష్,సంతోష్, రమేష్,అరుణ్,సీత ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు

## - యువత దేహదారుఢ్యం పైన దృష్టి పెట్టాలి
## - గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




**సంస్థాన్ నారాయణపూర్,జనవరి 18(ప్రజాక్షేత్రం):**

సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2025 (సీజన్ 4) క్రికెట్ క్రీడా పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరయ్యారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫైనల్ మ్యాచ్ తిలకించి గెలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా యువతకు ఫిట్నెస్ చాలా ముఖ్యమని దానికోసం ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. వ్యాయామం వల్ల లంగ్స్ కెపాసిటీ పెరుగుతుందని, క్రీడల వల్ల శారీరక దారిద్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలని దానికోసం కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని తెలిపారు.

## నంద్యాలలో ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల,జనవరి 18 (ప్రజాక్షేత్రం):**

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారక రామా రావు అని,గల్లి నుంచి ఢిల్లీ దాకా తెలుగువారి సత్తా చాటారంటూ ఎన్టీఆర్ని కొనియాడారు. నంద్యాల శ్రీనివాస్ సెంటర్ ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి , దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , కలరాధన అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగు వారిపై మమకారంతో టిడిపి పార్టీని స్థాపించిన ఎనిమిది నెలల్లోనే అధికార కైవసం చేసుకున్న గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఉచిత వైద్య శిబిరాన్ని మరియు బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు నాయకులు,కార్యకర్తలు , అభిమానులు,నందమూరి బాలకృష్ణ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం,జనవరి 18(ప్రజాక్షేత్రం):**

జన క్రాంతి ట్రస్ట్ సహకారంతో దాబా గార్డెన్స్ లో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను శనివారం జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ ప్రారంభించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలో ఉన్నటువంటి యువత కంప్యూటర్ నైపుణ్యత పెంచుకోవలసిన ఆవశ్యకత ఉందని ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు నిర్వహణలో నడిచే శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందడం వల్ల నైపుణ్యతతో పాటుగా బయట పోటీ ప్రపంచానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానం పరిపూర్ణంగా అందుతుందని అందువలన నగరంలో ఉన్న యువత అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.78వ వార్డ్ కార్పొరేటర్ బి గంగారావు మాట్లాడుతూ జన క్రాంతి ట్రస్ట్ మొత్తం పది లక్షల వ్యయంతో ఈ శిక్షణా తరగతులకి కావలసిన కంప్యూటర్స్ ని జన క్రాంతి ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ శివప్రసాద్ అందించారని అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వాహకులు ఎల్లాజీ మాట్లాడుతూ కంప్యూటర్ శిక్షణలో భాగంగా నేటి యువతరానికి అవసరమైనటువంటి ఫండమెంటల్స్ ఆఫ్ కంప్యూటర్స్, వెబ్ టెక్నాలజీ, ఐటి కోర్సులు, అకౌంటింగ్ మరియు మల్టీ మీడియా వంటి సోషల్ మీడియా సంబంధించినటువంటి కోర్సులు కూడా నగరంలోని నామమాత్రపు రుసుముతో రోజుకి నాలుగు షిఫ్ట్ లలో నిర్వహించడం జరుగుతుందని ప్రస్తుతం ఉదయం 10 గంటల నుంచి 12 గంటలకు ఒక బ్యాచ్ సాయంత్రం 5:30 నుంచి 7:30 వరకు మరో బ్యాచ్ కంప్యూటర్ నిపుణులచే శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందని మీడియాకు తెలియజేశారు. ఈ కంప్యూటర్ శిక్షణ నేర్చుకోవడానికి ఎటువంటి వయసు పరిమితి లేదని కంప్యూటర్ నేర్చుకోవాలని కుతుహలం ఉన్న ఎవరైనా ఈ కోర్సులు నేర్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కార్యక్రమాలు నిర్వహణ బాధ్యులు జిఎస్ రాజేశ్వరరావు, దండు నాగేశ్వరరావు, కామేశ్వరరావు, ఎమ్మారెడ్డి రాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మహాత్ముల అభినవ సభను జయప్రదం చేయాలి

### - నాంపల్లి మండల ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు బుషిపాక నరేష్ మాదిగ



**నాంపల్లి, జనవరి18(ప్రజాక్షేత్రం):**

మాదిగల మహాత్ములు అభినవ అంబేద్కర్ గౌరవ మాన్యశ్రీ “మందకృష్ణ మాదిగ” గారు తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుకల మహా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్లో ఉన్నందున ....లక్ష డప్పులు వేల గొంతుకల సన్నహాక రథయాత్ర సభలు ఈనెల 1వ తేదీన ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేటలో మొదలై ..... తేదీ 20.1.2025 సోమవారం రోజున ఉదయం నాంపల్లి మండలం తుంగపాడు గ్రామానికి చేరుకుంటుంది. అట్టి సన్నహక సభ నాంపల్లిలో ఉదయం 11 గంటలకు ఉంటుంది. ఈ సనహక సభకు ప్రజా యుద్ధనౌక ప్రజల గొంతుక గౌరవ ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో జరుగుతుంది.కావున మన నాంపల్లి మండలంలో ఉన్న మాదిగ ఉద్యోగులు,,మాదిగ విద్యార్థులు, మాదిగ మరియు మాదిగ ఉప కులాలు,సబ్బండ వర్గాలు అందరూ పాల్గొని లక్ష డప్పుల వేల గొంతుకల సన్నహక సభను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

## ఎన్టీఆర్కి ఘన నివాళులు అర్పించిన తెలుగు తమ్ముళ్ళు



**ప్రత్తిపాడు,జనవరి18 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు నియోజకవర్గము పరిధిలోని నాలుగు మండలాల్లో మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,దివంగత నేత స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి వేడుకలు టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహాల కు పూలమాలలు వేసి టిడిపి శ్రేణులు నివాళులర్పించారు. ఏలేశ్వరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టిడిపి శ్రేణులు,అనంతరం దోమ తెరలు పంపిణి చేశారు.శంఖవరం మండలం అన్నవరంలో ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించిన మండల టిడిపి శ్రేణులు అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు, రౌతుల పూడి లో ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించిన మండల టిడిపి శ్రేణులు అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సత్య ప్రభ ఆదేశాలు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాలలో టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రజాక్షేత్రం తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన.ట్రస్మ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు



**నాంపల్లి, జనవరి18(ప్రజాక్షేత్రం):**

వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజాక్షేత్రం ముందుంటుందని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ ట్రస్మ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాంపల్లి మండలంలో ప్రజాక్షేత్రం తెలుగు దినపత్రిక క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించారు. డిజిటల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు వార్తలు అందిస్తూ అతి తక్కువ కాలంలో ప్రజల్లో ఎక్కువ ఆదరణ పొందింది అన్నారు. డిజిటల్ మీడియా ద్వారా కొత్త తరానికి బాటలు వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాక్షేత్రం ప్రతినిధి దుబ్బ శ్రీకాంత్ నల్గొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, గాదపాక రవీందర్,లోహిత్ రెడ్డి,జంగయ్య,సతీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల్లో నాలుగు కోట్ల ప్రీమియం సాధించిన నిఖిల్



**నిజామాబాద్, జనవరి 18(ప్రజాక్షేత్రం):**

బజాజ్ అలియంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిఈఓ ఎం.సృజన్ కుమార్ ఆధ్వర్యం లో ఏం నిఖిల్ కుమార్ నాలుగు కోట్ల ప్రీమియం పూర్తి చేసిన సందర్భం గా శనివారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సప్తగిరి ఫంక్ష న్ హాల్లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో బజాజ్ అలియాన్స్ లో పనిచేస్తూ నాలుగు కోట్ల ప్రీమియం సాధించిన సందర్భంగా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ నుండి సప్తగిరి ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ధీరజ్ దాడ్లాని, రీజినల్ హెడ్ డి. అంజన్న, బ్రాంచ్ మేనేజర్ సయేందర్,ఇజ్రాయిల్ గంగాధర్,గాంధీ,డి ఓలు, ఏఎస్ ఓ,ఏజెంట్ మిత్రులు, కస్టమర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాగు కానీ భూములను పరిశీలించారు

- వ్యవసాయ రైతులకు భరోసా
  డిప్యూటీ తాసిల్దార్ మర్రి ప్రదీప్



**కొండాపూర్,జనవరి 18(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్నరైతు భరోసా పథకం క్రింద వ్యవసాయ యోగ్యం కానీ భూముల పరిశీలనను పక్కగా చేయాలని ఉప తాసిల్దార్ ప్రదీప్ తో పాటు మండల వ్యవసాయ అధికారి గణేష్ లు తెలిపారు.శనివారం మండల పరిధిలోని మాచెపల్లి గ్రామంలో రైతు భరోసా పథకం సంబంధించి పంట సాగుకు యోగ్యం కాని భూముల పరిశీలనచేయగ,కాలనీలుగా మారిన అన్ని రకాల భూములను,లేఅవుట్, రోడ్లుగా మారిన భూములను పరిశ్రమలను, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములను,రాళ్లు రప్పలు, గుట్టలతో నిండి,సాగుకు అనువుగా లేని భూములను గారకుర్తి గ్రామంలో వ్యవసాయ భూములను పరిశీలన చేసి,4:31గుంటను వ్యవసాయేతర భూమిని గుర్తించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్,ఏ ఈ ఓ రవి, పంచాయతీ కార్యదర్శి రాణిహంసలేఖ,రవికాంత్, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేను నిర్వహించిన అధికారులు



**వలిగొండ,జనవరి 18 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు గుర్తించడంతోపాటు, ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు,భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో, లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం మండల స్థాయి అధికారుల బృందాలు శనివారం రోజున ముద్దాపురం, నరసాపురం, గొల్లపల్లి,టేకుల సోమవారం,వలిగొండ, వెలువర్తి గ్రామాల లో సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం ఎంపీడీవో జితేందర్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ అధికారి అంజనీదేవి,డిటి పుష్ప,ఆర్ఐలు మనోహర్, కరుణాకర్ రెడ్డి,వ్యవసాయ అధికారులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## త్యాగాలకు విలువ ఏది

- తెలంగాణ ఉద్యమకారుల జాయింట్
  యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి



**వలిగొండ,జనవరి 18 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులకు గుర్తింపు ఏది అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు.శనివారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి పోలీసుల చేత లాఠీ దెబ్బలు తిని జైలు జీవితం గడిపిన ఉద్యమకారుల త్యాగాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు.జార?ండ్ రాష్ట్రంలో అక్కడ ఉద్యమకారులను గౌరవిస్తూ అక్కడి ప్రభుత్వం నెలసరి పెన్షన్ ఇస్తూ ఇండ్లు మరియు హెల్త్ కార్డులు మిగతా రాయితీలు కల్పిస్తూ గౌరవిస్తున్నది అన్నారు.మన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను వారి త్యాగాలను గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్‌కి ఘన నివాళులు అర్పించిన టిడిపి నేతలు



**విశాఖపట్నం,జనవరి 18(ప్రజాక్షేత్రం):**

స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన శనివారం బీచ్ రోడ్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి విశాఖ లోక్ సభ సభ్యులు ఎం శ్రీ భరత్, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ యమ్ ప్రణవ్ గోపాల్ , దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ టిడిపి నాయకులు చోడే వెంకట పట్టాభి,జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి,మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు,కేదారి లక్ష్మి,గణగళ్ళ సత్య బుచ్చా రామిరెడ్డి,విల్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందాలి
- ఎమ్మెల్యే మెగా రెడ్డి
- శ్రీరంగాపూర్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**వనపర్తి జనవరి 18(ప్రజాక్షేత్రం):**

శ్రీరంగాపురం మండలం లోని వివిధ గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి సిసి రోడ్లు, ప్రహరీ నిర్మాణాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తాటిపాముల గ్రామంలో 18 లక్షల వ్యయంతో పాఠశాలలో నిర్మించే అదనపు గదుల నిర్మాణాలకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టిందని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం, సబ్సిడీ సిలిండర్లు, అనేక పథకాలను అమలు చేసిందన్నారు.జనవరి 26 గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద జీతగాడిలా పని చేస్తానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో సైతం ప్రతి గ్రామం నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీలను కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని గెలిపిస్తే అభివృద్ధి త్వరితగతిన అవుతుందని ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులను గెలిపించాలని ఆయన సూచించారు. తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుందని, దాంతోపాటు, నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ రాబోతుందని చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వన్ టైం సెటిల్మెంట్ వెసులుబాటును కల్పించిందని అన్నదాత లంద రూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ మేరకు గ్రామంలో 5లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణం పనులు ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పార్వతమ్మ,వెంకటయ్య నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,%ూూజూ% డైరెక్టర్ వాసుదేవారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలి

- మద్గుల్ చిట్టెంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా చైత్ర జన్మదిన వేడుకలు



**వికారాబాద్ జనవరి 18(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లి 7వ వార్డుకు చెందిన జపర్పల్లీ రాములు విజయ లక్ష్మి దంపతుల రెండవ కుమార్తె జాపర్పల్లి చైత్ర ( ప్రిన్సీ) జన్మదినం సందర్భంగా శనివారం నాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులను అందించారు. ఈకార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ గోపాల్ మాట్లాడుతూ మానవ జీవితంలో విద్య అనేది ఎంతో విలువైనది కావున ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అదేవిధంగా మనం సంపాదించిన దానిలో ఎంతో కొంత సమాజ సేవకి ఉపయోగించాలని అన్నారు.బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు పడిగల్ల అశోక్ మాట్లాడుతూ రాబోయే 10వ తరగతి పరీక్షలో అత్యధిక ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకి గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు, ఈకార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు,7వ వార్డు కౌన్సిలర్ సంతోష నర్సింలు,కాంగ్రెస్ నాయకులు చాకలి మల్లయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, జి.లాలయ్య, సిచ్.అంజయ్య, జి.యాదయ్య, షాబాద్ శ్రీనివాస్,సామాజిక తెలంగాణ విలేకర్ చాకలి రాజు, జి.లక్ష్మణ్, జి.గోపాల్, జి.వెంకట్, జి.రాజు, జె.దాసు, జి.శింటు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ జర్నలిస్టు నేతకు పరామర్శ

**వనపర్తి జనవరి 18(ప్రజాక్షేత్రం):**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యాదవ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు నమస్తే తెలంగాణ దినపత్రిక సబ్ ఎడిటర్ శ్రీనివాస యాదవ్ ను యాదవ జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు శనివారం పరామర్శించారు. శ్రీనివాస యాదవ్ గుండె సంబంధిత జబ్బుతో బాధపడుతూ అపోలో ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర యాదవ జర్నలిస్టు అసోసియేషన్ కన్వీనర్ మేకల కృష్ణ యాదవ్, రాష్ట్ర కో కన్వీనర్ శెట్టి హరికృష్ణ యాదవ్ లు శనివారం కుషాయిగూడలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాస యాదవ్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్లు వారు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇటుకూరి బిచ్చయ్య శెట్టి



- ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేసిన పూరి సురేష్ శెట్టి

**వనపర్తి జనవరి 18(ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా పెబ్బేరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇటుకూరి బిచ్చయ్య శెట్టి, సీనియర్ జర్నలిస్ట్ రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి వారికి శాలువాలు కప్పి జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలోని ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని చెప్పారు. తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా ఆర్యవైశ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీశైలం మల్లికార్జున నిత్య అన్నదాన సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, కలకొండ రమేష్ చంద్ర, ఎస్ ఎల్ ఎన్ రమేష్, ఇటుకూరి వీరయ్య గుప్తా, గుంత మల్లేష్, మారం బాలీశ్వరయ్య, భానూరు నాగేంద్రం, కట్టా సుబ్బయ్య, ఇటుకూరి వెంకటయ్య, లగిశెట్టి అశోక్, బాదం వెంకటేష్, సంబు జయప్రకాష్, గుడెల్లి అశోక్, దేవరాజు, దొంత అశోక్, కల్వ రాజయ్య, దాచ లక్ష్మీనారాయణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట పాదయాత్రను జయప్రదం చేయండి

- తెలంగాణ ఉద్యమకారుల
  ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు




**వలిగొండ,జనవరి 18 (ప్రజాక్షేత్రం):**

నేడు మానుకోటలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ మహాపాదయాత్రను తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుల జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ జోగు అంజన్న శనివారం రోజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చడమే ధ్యేయంగా మహబూబాబాద్ జిల్లాలోని అనంతారం గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మానుకోట ఉద్యమ కారుల స్తూపం వరకు ఆత్మగౌరవ పాదయాత్ర జరుగుతుందని అన్నారు. తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్నదని అన్నారు తెలంగాణ ఉద్యమకారులందరికి 250 గజాల ఇంటి తో పాటు 25 వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు.

## వలిగొండ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలు



**వలిగొండ,జనవరి 18 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాలకు మరియు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీల భర్తీకి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో రాహి సునీస బేగం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు 28 ఫిబ్రవరి 2025 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.పరీక్ష ఫీజు ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ పిహెచ్సి ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125, ఓసి విద్యార్థులకు రూ.200 ఉంటుంది అన్నారు.మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష తేదీ 13. ఏప్రిల్ 2025 రోజున ఉదయం ఆరవ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉంటుందని అన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో పాకిస్తాన్‌కు అనుకూల పోస్టు

**లక్నో, జనవరి 18ప్రజాక్షేత్రం:**

సామాజిక మాధ్యమాల్లో పాకిస్థాన్ అనుకూల నినాదాలు పోస్టు చేసిన వ్యక్తిని ఉత్తరప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. యూపీలోని బరేలీలో ఉన్న నవాబ్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఇమ్రాన్ అనే వ్యక్తి తన సోషల్ మీడియా అకౌంట్‌లో పాకిస్థాన్ జిందాబాద్ అని రాసి పోస్టు చేశాడు. అదికాస్తా వివాదానికి దారితీసింది. తమ మనోభావాలు దెబ్బతీసేలా పోస్టు చేశాడంతూ వినియోగదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆధారాలను సేకరించిన తర్వాత ఇమ్రాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రజల మనోభావాలను కించపరిచేలా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పాకిస్థాన్ జిదాబాద్ అంటూ స్లోగన్‌ను పోస్టు చేసినందుకు అతడిని అరెస్టు చేశామని బరేలీ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్ శర్మ తెలిపారు. ఈ ఘటనలో దర్యాప్తు కొనసాగుతున్నదని వెల్లడించారు.




ప్రజాక్షేత్రం
ఆదివారం 19 జనవరి 2025

## అక్కినేని కోడలు మూవీకి %BAFTA% నామినేషన్



బాలకృష్ణ డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పుబుద్ధి కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకొండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామాజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.

## థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి

అక్కినేని కోడలు శోభిత ధూళిపాళ నటించిన మంకీమ్యాన్ ప్రతిష్టాత్మక %BAFTA% కు నామినేట్ అయింది. ప్రతిభావంతురాలైన శోభితా కెరీర్‌లో ఇది మరో మైలురాయి. ఆస్కార్ విన్నింగ్ స్లమ్ డాగ్ మిలియనీర్ నటుడు దేవ్ పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తూ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన హాలీవుడ్ చిత్రం మంకీ మ్యాన్ అంతర్జాతీయంగా విడుదలై అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో నటించిన శోభితకు మంచి పేరొచ్చింది. ఈ చిత్రం బ్రిటిష్ రచయిత, దర్శకనిర్మాత అత్యుత్తమ అరంగేట్రం విభాగంలో బాఫ్టాకు నామినేట్ అయింది. ఈ చిత్రంతోనే నటుడు దేవ్ పటేల్ దర్శకుడిగాను ఆరంగేట్రం చేసాడు. ప్రపంచంలోని అత్యుత్తమ సినిమాలు బాఫ్టా కోసం పోటీ పడుతుండగా, భారతీయ యువకుడు తెరకెక్కించిన సినిమా వాటితో పోటీపడటం నిజంగా గొప్ప అఛీవ్ మెంట్. ఇది ప్రపంచ సినిమాపై మంకీ మ్యాన్ ప్రభావాన్ని ఆవిష్కరిస్తోంది. అవినీతి ప్రపంచం నుంచి విముక్తిని కోరుకునే మాజీ దోషి జీవిత ప్రయాణంపై తెరకెక్కిన సినిమా ఇది. యాక్షన్ థ్రిల్లర్ కథాంశంలో దేవ్, శోభిత తదితరులు నటన ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం బాఫ్టాకు నామినేట్ అవ్వడం అరుదైన గౌరవం పెంచే క్షణం. శోభిత గతంలో మేడ్ ఇన్ హెవెన్ సీజన్ 2 , ది నైట్ మేనేజర్ లలో పాత్రలకు విస్తృతంగా ప్రశంసలు అందుకుంది. ఇటీవలే నాగచైతన్యను పెళ్లాడి అక్కినేని ఇంట కోడలిగా అడుగుపెట్టింది. ఇంతలోనే తన సినిమాకి బాఫ్టా నామినేషన్ పేరుతో శుభవార్త అందింది. ది మంకీ మ్యాన్ అంతర్జాతీయంగా విడుదలైనా ఇంకా ఇండియాలో విడుదల కావాల్సి ఉంది.



టాలీవుడ్‌లో రాజమౌళి విజువల్ వండర్స్ క్రియేట్ చేయడానికి ముందే తమిళ్‌లో శంకర్ అద్భుతాలను ఆవిష్కరించారు. విజువల్ వండర్‌గా ఆయన పాటలు ఉండేవి. ప్రతి పాటను ఒక సినిమా స్థాయిలో రూపొందించడం ఆయనకే చెల్లింది. సమాజానికి మంచి చేయాలనే తప్పన, మంచి చూపించాలనే ఆలోచన ఉండే దర్శకుడు శంకర్ అంటారు. ఆయన నుంచి వచ్చిన ఎన్నో సినిమాలు కొంతలో కొంత అయినా సమాజంలో మార్పుకు నాంధి పలికి ఉంటాయని శంకర్ అభిమానులు అంటూ ఉంటారు. ఆ స్థాయిలో సక్సెస్‌లను దక్కించుకున్న శంకర్ గత కొంత కాలంగా సినిమాలు తీస్తున్నారు కానీ హిట్ కొట్టలేక పోతున్నారు. వరుసగా డిజాస్టర్స్‌ని చవిచూస్తున్నారు. ఇండియన్ 2 ఫలితాన్ని మర్చిపోకుండానే వచ్చిన గేమ్ ఛేంజర్ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్నారు. రామ్ చరణ్ హీరోగా రూపొందిన గేమ్ ఛేంజర్ సినిమాతో వింటేజ్ శంకర్‌ని చూస్తామని అంతా ఆశ పడ్డారు. సంక్రాంతికి వచ్చిన గేమ్ ఛేంజర్ సినిమా ఆశలను అడియాశలు చేసింది. తీవ్రంగా నిరుత్సాహపరిచింది. సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. కొన్ని సన్నివేశాలు బాగున్నా ఓవరాల్‌గా సినిమా బాగాలేదు అనే టాక్ ఎక్కువగా స్ప్రెడ్ అయ్యింది. ఒక వైపు శంకర్ గేమ్ ఛేంజర్‌తో ఫ్లాప్ కాగా, మరో వైపు ఆయన కూతురు అదితి శంకర్ సైతం మరో ఫ్లాప్‌ను తన ఖాతాలో వేసుకుంది. నటిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన అదితి శంకర్ ఈ మధ్య కాలంలో వరుసగా సినిమాలు చేస్తూ ఉంది. తాజాగా ఆకాష్ మురళి హీరోగా విష్ణు వర్ధన్ దర్శకత్వంలో రూపొందిన 'నేసిప్పాయ' సినిమాలో అదితి శంకర్ హీరోయిన్‌గా నటించింది. పొంగల్ రేసులో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నేసిప్పాయ సినిమాకు నిరాశ మిగిలింది. తమిళ్ ప్రేక్షకులు సినిమాను తిరస్కరించారు. బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరిచింది. సినిమాకు ఒక మోస్తరుగా ఉంది అనే టాక్ వచ్చినా తీవ్రంగా ఉన్న పోటీ నేపథ్యంలో వసూళ్లు చాలా దారుణంగా ఉన్నాయంటూ తమిళ్ బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. తండ్రి కూతురు సినిమాలు నాలుగు రోజుల గ్యాప్‌లో వచ్చాయి. మొదట వచ్చిన శంకర్ గేమ్ ఛేంజర్ సినిమా ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. ఆ తర్వాత వచ్చిన అదితి శంకర్ సినిమా నేసిప్పాయ సైతం బాక్సాఫీస్ వద్ద సత్తా చాటలేక డీలా పడిపోయింది. ఒకే ఫ్యామిలీకి చెందిన ఇద్దరికి చాలా తక్కువ సమయంలో ఇంత పెద్ద ఎదురు దెబ్బలు తగలడం అనేది అరుదుగా చూస్తూ ఉంటాం. అందుకే శంకర్ ఫ్యామిలీకి ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తున్నట్లుగా అనిపిస్తుందని, త్వరలోనే తిరిగి వీరు పుంజుకోవాలని కోరుకుంటున్నాం అంటూ శంకర్ అభిమానులు దేవుడిని ప్రార్థిస్తున్నారు. మరి శంకర్ పూర్తి వైభవం దక్కించుకుంటాడా? అదితి శంకర్ హీరోయిన్‌గా సక్సెస్ అయ్యేనా చూడాలి. అదితి శంకర్ తెలుగు లో హీరోయిన్‌గా బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి భైరవం సినిమాతో రాబోతుంది. ఆ సినిమా ఫలితంపై అదితి చాలా ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది.



## దర్శకుడు శంకర్ ఫ్యామిలీకి బ్యాడ్‌టైం..!

## బజేసీ ప్రభాకర్ రెడ్డిపై మాధవి లత ఫిర్యాదు



సినిమా రంగంలో ఉన్న మహిళలపై అనుచితంగా మాట్లాడిన టీడీపీ నాయకుడు జేసీ ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సినీ నటి మాధవి లత కోరారు. ఈ మేరకు శనివారం 'మా' అసోసియేషన్ ట్రెజరర్ శివ బాలాజీకి ఫిర్యాదును అందజేశారు. సినీరంగంలోని మహిళలపై జరుగుతున్న వ్యక్తిత్వ హననం చేస్తూ సినిమా వారిపై ఆరోపణలు చేయడం కరెక్టు కాదంటూ పేర్కొన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఫిల్మ్ ఛాంబర్‌తో పాటు మానవహక్కుల సంఘానికి, పోలీసులకు, ఫిల్మ్ ఇండస్ట్రీకి ఫిర్యాదు చేశాను. ఎవరూ స్పందించలేదు. అందుకే 'మా' కు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. న్యాయం కోసం పోరాడుతానంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.



# క్షమించండి సార్..

### సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పటివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకోచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330